


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 15-05-2025 పేజీలు : 5


## రామప్ప దేవాలయానికి ప్రపంచ సుందరీమణులు

- అపూర్వ ఘనస్వాగతం పలికిన ములుగు జిల్లా యంత్రాంగం
- గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయానికి ప్రపంచ సుందరీమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీ మహిళలకు ఘన స్వాగతం పలికారు.

మిగతా 2లో...

# వేయి స్తంభాల గుడిలో మెరిసిన సుందరీమణులు

- సాంప్రదాయ చీర కట్టులో ప్రపంచ సుందరీమణులు
- నంది విగ్రహం వద్ద ఫోటో షూట్
- రుద్రేశ్వర స్వామి కి అభిషేకం
- హెూటల్ హరిత కాకతీయలో బతుకమ్మ ఆటపాట
- వరంగల్ నగర సందర్శన కు వచ్చిన 20దేశాల సుందరీమణులు



5 లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రజాజ్యోతి

ఆనాటి కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, వరంగల్ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం సాయంత్రం హనుమకొండ కు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సు లో విశ్వ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీ మణులు హనుమకొండ లోని టూరిజం హెూటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4:35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారిపై పూలు చల్లి హెూటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. సుందరీమణులు జిల్లాకు వచ్చిన సందర్భంగా వరంగల్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్



సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పుష్ప గుచ్ఛాలను అందజేశారు.

## నేడే పుష్కర ఆరంభం

సర్వం సిద్ధం
దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ
శైలజా రామయ్యర్



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (ప్రజా జ్యోతి)ః

నేటి నుండి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు విచ్చేయు భక్తులకు సర్వం సిద్ధం చేసినట్టు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి పుష్కరాలకు కాళేశ్వర పుణ్యక్షేత్రానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మిగతా 2లో...

# రామప్ప దేవాలయానికి చేరుకున్న ప్రపంచ సుందరీమణులు

**- అపూర్వ ఘనస్వాగతం పలికిన ములుగు జిల్లా యంత్రాంగం**

**- గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం**




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయానికి ప్రపంచ సుందరీమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీ మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప దేవాలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు. అనంతరం జరిగే నృత్య ప్రదర్శనలను తిలకించారు. కాగా బుధవారం రామప్పకు భక్తులు రాకుండా పోలీసులు నిలిపి వేశారు. సుందరీమణులు రాక కోసం బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# నేడే పుష్కర ఆరంభం సర్వం సిద్ధం

**దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (ప్రజా జ్యోతి):**
నేటి నుండి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు విచ్చేయు భక్తులకు సర్వం సిద్ధం చేసినట్టు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి పుష్కరాలకు కాళేశ్వర పుణ్యక్షేత్రానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# బాలవికాస వారి సహకారంతో కారల్ మార్క్స్ కాలనీలో చేతి పంపు ప్రారంభం

**నర్సంపేట, ప్రజాజ్యోతిః**
నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు ఒకటవ వార్డు పరిధిలోని కార్లు మార్క్స్ కాలనీలో బాలవికాస సహకారంతోటి చేతి పంపును ఈరోజు ప్రారంభించుకోవడం జరిగింది. కారల్ మార్క్స్ కాలనీలో గత 14 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు కందికట్ల వీరేష్ న్యాయవాది సహకారంతో బాలవికాస వారిని కలిసి దరఖాస్తు చేసుకోగా స్పందించిన బాలవికాస సంస్థ కారుల మార్క్స్ కాలనీలో బోరు వేసి పైపు కలెక్షన్ ద్వారా బోరింగ్ ను ఏర్పాటు చేసి ఈ రోజు బాలవికాస వాటర్ ప్లాంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుచ్చకాయల కృష్ణారెడ్డి మరియు బాలవికాస చేతి పంపుల జిల్లా ఇంచార్జ్ మామిడాల ప్రశాంత్ గౌడ్ మరియు కందికట్ల వీరేష్ (న్యాయవాది) తో పాటుగా దొమ్మటి. సంతోష్ చేతి పంపను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధులు పుచ్చకాయల కృష్ణారెడ్డి ప్రశాంత గౌడ్ లు మాట్లాడుతూ బాల వికాస ఫౌండర్ అయిన బాల అక్క గారి కృషితోటి దేశవ్యాప్తంగా పేదలు బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోని ఏరియాలలో బాలవికాస సహకారంతోటి చేతిపంపులు వాటర్ ట్యాంకులు వాటర్ ప్లాంట్లు మరుగుదొడ్లు ఆర్థికంగా వెనుకబడిన చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సహాయం పుస్తకాలు నోట్స్ లు లాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు రాజకీయాలకు మతాలకు



ప్రాంతాలకు అతీతంగా సేవలు నిర్వహిస్తున్నామని అన్నారు బాలవికాస సేవలను పేద ప్రజలు మరింత వినియోగించుకోవాలని భవిష్యత్తులో బాలవికాస స్వచ్ఛంద సేవ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని అన్నారు కార్ల్ మార్క్స్ కాలనీలో నివాసం ఉంటున్న పేదలు ఈ బోరింగ్ ప్రారంభమైందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు బాలవికాస చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఆరిఫ్, గుజ్జుల శివ ,పెండ్యాల మల్లేష్, పులిపాక రాజేష్ రవళి ,ముప్పారపు రాజు, బాబా, ఈసంపల్లి మల్లేష్, కుక్కల నరసమ్మ శ్రీను ,కోటి, చాంద్ బి, హసీనా గుజ్జుల వెంకన్న ,సాంబార్ సునీత ,పోశాలు ,మైరూ నిషా,జ్యోతి, నాగమణి ,గణేష్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

# తునికి ఆకు సేకరణలో గాయపడిన వారికీ నష్ట పరిహారం ఐదు లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల రాము డిమాండ్**



**కొత్తగూడ మే 14 ప్రజాజ్యోతిః**
కొత్తగూడ : వేసవి కాలం లో ఏజెన్సీ లో రెండో పంటగ భావించే తునికి ఆకు సేకరణలో ఇటీవల గాయపడిన వారికీ 5 లక్షలు నష్ట పరిహారం అందించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" డిమాండ్ చేస్తుంది. కొత్తగూడ మండల కేంద్రంలో ఈరోజు "తుడుం దెబ్బ" మండల అధ్యక్షులు పూనేం సందీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి "తుడుం దెబ్బ" రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము పాల్గొని మాట్లాడుతూ...ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ఆదివాసులు వేసవి కాలంలో "తునికి ఆకు" సేకరణని రెండవ పంటగా భావిస్తారు. ఇది మే నెలలో తునికి ఆకు సేకరించడం జరుగుతుంది. ఈ ఆకు సేకరించే క్రమంలో వారికి అడవిలో మృగాల నుండి ప్రాణ హాని ఉంటుంది. కావున వారు ఆకు సేకరణ సమయంలో గాయపడటం జరుగుతుంది. ఇటీవల ఉమ్మడి కొత్తగూడ మండల పరిధిలో తునికి ఆకు సేకరణలో భాగంగా కొత్తగూడెం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇద్దరు మహిళలు తునికి చెట్టు ఎక్కి ఆకు కొస్తున్న సమయంలో ప్రమాదవశాస్తూ కిందపడి గాయాలపాలు కావడం జరిగింది. అలాగే గంగారం మండలం కొడిశాల మిట్ట గ్రామం లో ఒక యువకుడికి, మామిడి గూడెం గ్రామ%శీ% లో ఒక మహిళ కు అడవి దున్న ఎదురు పడి తీవ్రంగా గయా పర్చడం జరిగింది. ఆయా యూనిట్ల కాంట్రాక్టర్స్ అలాగే ప్రభుత్వం స్పందించి తునికి ఆకు సేకరణలో గాయపడిన వారికీ ఒక్కొక్కరికి 5 లక్షల రూ /- నష్ట పరిహారం అందించాలని ఈ సందర్భంగ డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమం లో మల్లెల రాము తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, మల్లెల సారయ్య ప్రధాన కార్యదర్శి, చుంచ నరేష్, కుంజ సాయి తేజ, కుంజ ముకేష్, కోరం సతీష్, కోరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాళేశ్వరానికి సీఎం రేవంత్ రెడ్డి

**-సరస్వతి మాత విగ్రహ ఆవిష్కరించనున్న సీఎం -పటిష్టమైన ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 14 (ప్రజా జ్యోతి):**
నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించి ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారు. పుష్కర స్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్న అనంతరం త్రివేణి సంఘంలోని మొట్టమొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదిహారతిలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలుపర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించ నున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల మండల అధ్యక్షులుగా ఎండి బాబు మియా

**-ఉద్యమకారుల హక్కులను రక్షిస్తా.-ఆత్మకూరు మండల అధ్యక్షుడు బాబు మియా**



**ఆత్మకూర్ మే 14, ప్రజా జ్యోతిః** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆత్మకూరు మండల అధ్యక్షులుగా ఎండి బాబు మియా (చిరు ), మండల ప్రధాన కార్యదర్శిగా దుంక దువ్వ రాజయ్యను నియమించిన తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాబు మియా మాట్లాడుతూ ఉద్యమకారుల హక్కులను రక్షించేందుకు తమ వంతుగా కృషి చేస్తానని, రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ నియామకానికి కృషి చేసిన ఉద్యమకారుల రాష్ట్ర ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పొడిచెట్టి గణేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆపధ కాలంలో అండగా ఎమ్మెల్యే నాయిని

**బాధిత కుటుంబానికి 7 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే నాయిని**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రజా జ్యోతిః** వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కుమార్తె మొహమ్మద్ నహీయా ఫిర్దోస్ కంటి సమస్యతో బాధపడుతున్న క్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరతో బాధిత కుటుంబానికి రూ. 7 లక్షల ఎల్ఓసిని అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసన సభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా బాధిత



కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాయినికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి

**-టీపీసీసీ అబ్జర్వర్ మక్సూధ అహ్మద్**





**పరకాల, మే 14, ప్రజా జ్యోతిః** బుధవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల టౌన్, పరకాల, నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ మక్సూధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాడర్ బేసిక్ ఎన్నికలే పార్టీకి పునాది అని,సామాజిక సమీకరణ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యమని అన్నారు.సెలెక్టెడ్ ఎలెక్టెడ్ సిస్టంతో పార్టీ కమిటీలో నియామకం చేయాలి అన్నారు.గెలుపు గుర్రాలకే ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తాం అని,క్యాడర్ బాగుంటే పార్టీ బాగుంటుంది అని చెప్పడానికి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నిదర్శనమని తెలిపారు.క్రింది స్థాయి నుండి వస్తేనే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అద్యక్షులు, మండల, వార్డు, గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు కార్డులు పొందాలి

**దామెర వ్యవసాయాధికారి రాకేష్**



**దామెర, మే 14 (ప్రజాజ్యోతి)::** ప్రతి రైతు తప్పకుండా గుర్తింపు కార్డులు పొందాలని దామెర వ్యవసాయ అధికారి రాకేష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలం, ఊరుగొండ గ్రామంలో ఏఈఓ చల్లా అరుణ్ రైతు గుర్తింపు కార్డుల కోసం రైతుల వివరాలను ఆన్లైన్ లో నమోదు చేస్తుండగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి రైతు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాల సేకరణకు వచ్చిన ఏఈఓ లకు రైతులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఊరుగొండ గ్రామంలో సొసైటీలో పలువురు రైతుల విరాలను ఆన్లైన్లో నమోదు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆంజనేయ స్వామికి విలక్కి పూజ ఘనంగా



**నర్సంపేట, ప్రజాజ్యోతిః** నర్సంపేట గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో మూఢవ రోజున దేవాలయంలో విశ్వశాంతికై కేరళ తాంత్రిక ఆచార్యన్ బ్రహ్మశ్రీ కే. ప్రదీప్ కుమార్ ఆచార్య తంత్రి కేరళ సంప్రదాయ తంతు ఆంజనేయ విలక్కి పూజ ముగ్గులతో తీర్చి దిద్ది దీపానికి పుష్ప పూజాదికలు భాజా భజంత్రీల మధ్య ఘనంగా పూజాడికలు జరిగాయి. చివరి రోజు గట్టు నారాయణ చార్యులు దేవి ఉపాసకులు తంత్రి ప్రదీప్ ఆచార్య ఘన సన్మానం చేశారు, మూడు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమం లో వికాస తరంగిణి వారి విష్ణు పారాయణం చేసినందులకు అందరికి సన్మానం చేశారు.ఈ సందర్భంగా శ్రీ తంత్రి మాట్లాడుతు దేశ ప్రజలు కుటుంబానికి సుఖ సంతోషాలతో ఉండాలని ఇట్టి యాగ హెూమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు, భక్తులు మాలధారులు అగ్నిగుండా ప్రవేశం చేశారు అందరూ సహకరించిన అందరికి మంగశాషనాలు చెప్పారు అనంతరం తీర్ధ ప్రసాద వితరణ తో కార్యక్రమం సుసంపన్నంఐనది.

# విగ్రహ ప్రతిష్టాపనలో మార్నేని దంపతులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రజా జ్యోతిః** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు - మధుమతి దంపతులు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు జోహార్లు

**-యువ నాయకులు బోడ హరినాయక్**



**సంగెం,మే14(ప్రజాజ్యోతి):**దేశరక్షణ లో పెనుగొండ నియోజకవర్గం శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ వీర సైనికుడు అమరుడు అయి ప్రాణాలను అర్పించారని హరి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బోడ హరి నాయక్ మాట్లాడుతూ..దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుడు మురళి నాయక్ వీర మరణం పట్ల తెలుగు ప్రజలందరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.భారత ఆర్మీ వీర జవాన్ అయిన మురళీ నాయక్ కుటుంబ సభ్యులకూ దేవుడూ మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియ పరుస్తూ,పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీ నాయక్ ఈ దేశానికి అందించిన సేవలు మరువలేనివని,యుద్ధ భూమిలో ఒరిగిన మురళీ నాయక్ “రక్తం”భరత మాత నుదిటి నా అద్దిన కస్తూరి తిలకం”అని,భారతమాత ఒడిలో యుద్ధం చేస్తూ ఒరిగిన మన తెలుగు వీర సైనికుడికి హరినాయక్ నివాళీర్పించారు.

# జగ్గారెడ్డి బజార్ల ఉరికించి కొడతాం ,ఖబడ్దార్

- బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి
- హెడ్ లైన్స్ లో ఉండడం కొరకు హెడ్ లేని మాటలు మాట్లాడుతున్న జగ్గారెడ్డి
- జిల్లా మాజీ అధ్యక్షులు రావు పద్మ.-ఫ్రీడం ఫైటర్ల భూములను కొల్లగొట్టిన వ్యక్తి జగ్గారెడ్డి
- మాజీ మేయర్ డా.టి.రాజేశ్వర్ రావు.-క్యారెక్టర్, క్యాలిబర్ ఉన్న వ్యక్తి ఈటల రాజేందర్
- మాజీ ఎమ్మెల్యే వన్నల శ్రీరాములు -అడ్డంగా బలిసి అడ్డదిడ్డంగా మాట్లాడొద్దు. : బీజేపీ రాష్ట్ర నేత కాళీ ప్రసాద్







**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రజా జ్యోతిః**
ఈరోజు హనుమకొండ హంటర్ రోడ్ దీన్దయాల్ నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మేయర్ డా.టి.రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే వన్నల శ్రీరాములు,పరకాల నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన డా.పగడాల కాళిప్రసాద్, బిజెపి నాయకులు మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ శ్రీరాములు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంద్ర మధు తదితరులు పాల్గొని మాట్లాడారు. కేవలం ఎమ్మెల్సీ పదవి కోసం, మంత్రి పదవి కోసం, పేపర్లో హెడ్ లైన్స్ లో ఉండడం కోసం మాట్లాడం తప్ప ప్రజల ఏరోజు కూడా మాట్లాడని వ్యక్తి జగ్గారెడ్డి అని, పదవుల కోసం, రేవంత్ మెప్పు కోసం, కెమెరాల ముందుకు వచ్చి ఈటల రాజేందర్ ను దుర్భాషలాడుతున్నవారు మొదట తమ నాయకుడు ఇచ్చిన వాగ్దానాల గురించి మాట్లాడాలని హితవు పలికారు. ఇంకోసారి బిజెపి పై బిజెపి నాయకుల పై ఏది పడితే అది మాట్లాడితే బజార్ల ఉరికించి కొడతాం ఖబడ్దార్ అని హెచ్చరించారు. జగ్గారెడ్డి చేసిన వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొని ఎంపీ ఈటెల రాజేందర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను

- కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా..
- 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికే బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల పదవులు
- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

**ఆత్మకూరు, మే 14 (ప్రజాజ్యోతి)::**
ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోనని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికే బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల పదవులు లభిస్తాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం ఆగ్రహంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దె వద్ద గల జి ఆర్ ఎస్ ఫంక్షన హాల్ లో ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు, టీపీసీసీ అబ్జర్వర్ మక్సుధ అహ్మద్ గారు పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు



అని తెలిపారు. సమర్థ నాయకత్వం ద్వారానే పార్టీ బలోపేతం అవుతుందని,ప్రజలకు కార్యకర్తలకు సేవ చేసే నాయకత్వాన్ని ఎంపిక చేయండి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు. 2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అధ్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

# సనాతన హిందూ సేవా సమితి చేయూత


**వరంగల్ సిటీ, మే14(ప్రజాజ్యోతి)::**
చిన్న వయసు లోనే భర్త చనిపోయి పిల్లల పోషణ మరియు చదువులు ఇబ్బందిగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మహిళకు సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు చేయూత అందించారు. బుధవారం హన్మకొండ హంటర్ రోడ్ లోని విద్యుత్ నగర్ కు చెందిన చేలిక సునీత కు సమితి నుండి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు



అందించారు. సనాతన హిందూ సేవా సమితి నుండి 63వ సేవా కార్యక్రమని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, పడకంటి రామ్ చందర్, మాలోత్ రవి, సత్తు శ్రీకాంత్, గందమళ్ళ సాయి కుమార్, బడుగు రాము, వైట్ల నాగరాజు, మేకల శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ నిర్లక్ష్యం ప్రయాణికులకు ప్రమాదం





**పర్వతగిరి, మే 14 ప్రజాజ్యోతిః**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధి జమాల్ పురం గ్రామం సాయిబాబా మందిరం సమీపాన వరంగల్ నుండి వయా గవిచర్ల అన్నారం రూట్, టి ఎస్ 03 యూబీ 8895 నంబర్ గల ఆర్టీసీ బస్సులో పర్వతగిరి కి వస్తున్న ప్రయాణికులకు ప్రమాదం జరిగింది. బస్సులో వెనక టైర్లపై ఉండే సీట్లలో కూర్చోని వరంగల్ నుండి అన్నారం బయల్దేరి జమాల్ పురం గ్రామానికి దాదాపు మధ్యాహ్నం 3 గంటల సమయంలో వస్తుండగా బస్సు రన్నింగ్ లోనే వెనక టైరు పేలి లోపల కూర్చున్న, హుజూరాబాద్ గ్రామానికి చెందిన మాధవి, గురు ప్రసాద్ అనే ప్రయాణికుల కాళ్లకు బలమైన గాయం తగిలిందని, నూనావత్ బాలు కి స్వల్ప గాయాలు తగిలాయని ప్రయాణికులు తెలిపారు. మెరుగైన వైద్య నిమిత్తం 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం కు తరలించారు. సంఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# పూజిత కుటుంబన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మండల నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి మే 14ః**
గణపురం మండలం కేంద్రంలో మాల నగేష్ భార్య మాల పూజిత దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై పూజిత చిత్రపటానికి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్, వాజిత్, మహేష్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**గణపురం ప్రజాజ్యోతిమే 14ః**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుసంధానంతో వీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం. సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ బుర్ర సాగర్. కే రామకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు ఆవశ్యకతను బ్యాంకింగ్ ఇన్సూరెన్స్, డిజిటల్ ఫ్రాడ్స్ సైబర్ క్రైమ్స్ పై క్షుణ్ణంగా వివరించారు. ప్రతి ఒక్కరూ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలన్నారు. ఆ డబ్బులు సంవత్సరానికి ఒకసారి కట్ అవుతున్నాయో. చూసుకోవాలన్నారు. ముందుగా ఎవరు నామిని ఉన్నారో బ్యాంక్ వెళ్లి చూసుకోవాలన్నారు. అంతేకాక సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతాయో సెల్ ఫోన్ ద్వారా ఇష్టం ఉన్న మెసేజ్ లు క్లిక్ చేస్తే ఎంత నష్టం జరుగుతుందో ఈ సందర్భంగా వివరించారు.

# వేయి స్తంభాల గుడిలో మెరిసిన సుందరీమణులు

- సాంప్రదాయ చీర కట్టులో ప్రపంచ  సుందరీమణులు
- నంది విగ్రహం వద్ద ఫోటో షూట్
- రుద్రశ్వర స్వామి కి అభిషేకం
- హెూటల్ హరిత కాకతీయలో బతుకమ్మ ఆటపాట
- వరంగల్ నగర సందర్శన కు వచ్చిన 20దేశాల సుందరీమణులు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 14, ప్రజాజ్యోతి**
ఆనాటి కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం, వరంగల్ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, వరంగల్ కోటను సందర్శించేందుకు హెరిటేజ్ వాక్ లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు బుధవారం సాయంత్రం హనుమకొండ కు చేరుకున్నారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక బస్సు లో విశ్వ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీ మణులు హనుమకొండ లోని టూరిజం హెూటల్ హరిత కాకతీయ కు సాయంత్రం 4:35 గంటలకు చేరుకోగా పూలమాలలు వేసి వారిపై పూలు చల్లి హెూటల్ వద్ద ఘన స్వాగతం పలికారు. సుందరీమణులు జిల్లాకు వచ్చిన సందర్భంగా వరంగల్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు పుష్ప గుచ్ఛాలను అందజేశారు. హనుమకొండకు చేరుకున్న అర్జెంటీనా, బ్రెజిల్, బొలివియా, కెనడా, చిలీ, కొలంబియా, ఈక్వెడార్, ఎల్ సాల్వేడార్, గ్వాటేమాల, హైతీ, హెూండూరస్, మెక్సికో, నికరాగ్వా, పరాగ్వే, పనామా, పెరూ, అమెరికా, సూరి నామ్, వెనుజుల, బెలిజ్ దేశాలకు చెందిన సుందరీమణులకు తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, సంప్రదాయ డోలు వాయిద్యాలతో ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు సుందరీమణులు నృత్యాలు చేశారు. హరిత కాకతీయ నుండి భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేయి స్తంభాల దేవాలయానికి బయలుదేరారు.హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం వద్ద వివిధ దేశాల సుందరీమణులకు సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికిన మహిళలు.ఆలయ ప్రవేశ మార్గం వద్ద సుందరీమణులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికిన వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్, రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీ డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు

**సాంప్రదాయ చీర కట్టులో వివిధ దేశాల సుందరీమణులు**
ఆలయ ఆవరణలో ఉన్న కోనేరు ను పరిశీలించారు. వేయి స్తంభాల దేవాలయం ప్రాశస్త్యాన్ని వివరించే శిలా శాసనాన్ని పరిశీలించిన సుందరీమణులు. శిలా శాసనంలో ఉన్న ఆలయ చరిత్ర ని వివరించిన గైడ్. అనంతరం సాంప్రదాయ ప్రకారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తాంబాలంలో చెంబులో ఉన్న నీళ్లతో వివిధ దేశాల సుందరీమణులు కాళ్లను కడుక్కున్నారు.

**నంది విగ్రహం వద్ద ఫోటో షూట్..**
ఆలయం ఆవరణలో ఉన్న నంది విగ్రహం వద్ద ఫోటో షూట్ లో సుందరీమణులు పాల్గొన్నారు. అనంతరం కల్యాణ మంటపాన్ని దర్శించారు. అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన సుందరీమణులు. లేజర్ కాంతులతో దేదీప్యమానంగా వెలుగులతో ఉన్న ఆలయ పరిసరాలను సుందరీమణులు ఆసక్తిగా తిలకించారు. ఆలయం వద్ద ఫోటోలు దిగారు. ప్రదక్షిణ తరువాత ఆలయంలో రుద్రశ్వర స్వామి కి అభిషేకం చేసి పూజలు చేసిన సుందరీమణులు.దర్శనం అనంతరం వేద పండితులు సుందరీమణులకు ఆశీర్వచనాలు అందజేశారు. వేద పండితులు అందించిన తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.వేయి స్తంభాల దేవాలయం సందర్శన అనంతరం వరంగల్ కోటకు సుందరీమణులు బయలుదేరారు.






## ఇంటి నెంబర్లు తీసుకోవడంలో జాప్యం చేస్తే చర్యలు తీసుకుంటాం

- గ్రామ పంచాయితీ పరిధిలో తాగు నీరు, వీధి లైట్ల సమస్యలు లేవు
- కటాక్షపూర్ సెక్రటరి సృజన



**ఆత్మకూరు, మే 14 (ప్రజాజ్యోతి)::**



ప్రభుత్వ పథకంలో భాగంగా ఇల్లు పొందిన లబ్దిదారులు విధిగా గ్రామపంచాయతీలో పేర్లు నమోదు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి సృజన తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు.గ్రామ పంచాయితీ పరిధిలో తాగు నీరు, వీధి లైట్ల సమస్యలు లేవని ఆమె తెలిపారు. ఇంటి పన్ను నల్ల పన్ను తో సంబంధం లేకుండా తాగునీటి సరఫరా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ పంచాయితీ పరిధిలో ప్రభుత్వం నుండి ఇండ్లు పొందిన లబ్ధిదారులు తమ తమ పేర్లను గ్రామపంచాయతీ రికార్డుల్లో నమోదు చేసుకుని ఇంటి పన్ను, నల్లా పన్ను చెల్లించాలని ఆమె కోరారు, ప్రభుత్వం నుండి ఇల్లు పొందిన లబ్ధిదారులు గత మూడు సంవత్సరాల నుండి ఇంటి పన్ను చెల్లించడం లేదని ఆమె వాపోయారు. ఇంటి పన్ను చెల్లించకపోవడంతో గ్రామపంచాయతీ నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆమె తెలిపారు. 60 మంది లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వ అందించిందని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు తమ యొక్క పేరు నమోదు చేసుకొని ఇంటి పన్ను పెండింగ్ లేకుండా చెల్లించుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ రికార్డులు నమోదు చేసుకొని లబ్ధిదారుల యొక్క పేర్లు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు తెలియపరచి తదుపరి చర్యలకు సిఫారసులను పంపిస్తామని తెలిపారు. ఇప్పటికే 60 మంది లబ్ధిదారులకు గ్రామపంచాయతీలో పేరు నమోదు చేసుకొనుటకు నోటీసులు ఇచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## "శ్రీ సంఘమేశ్వరస్వామీ దేవాలయం"..ను సందర్శించిన శ్రీ శివ సాంబరాజ్ గురూజీ

**సంగెం,మే14(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో కొలువై ఉన్నటువంటి శ్రీ సంఘమేశ్వరస్వామి దేవాలయంలోని శివాలయాన్ని శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ పౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివ సాంబరాజ్ గురూజీ బుధవారం రోజున దర్శించుకొన్నారు.ఈ సందర్భంగా గుడి విశిష్టత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.పురాతనమైన ఆలయాలు కనుమరుగవుతున్న సమయంలో ఈ ఆలయం మంచి అభివృద్ధిలో ఉన్నట్టుగా,స్వామివారికి మంచి పూజలు జరుగుతున్నట్టుగా,ఎంతో మహిమ గల స్వామివారిని దర్శించుకున్న భక్తులకు కోరికలు తప్పకుండా తీరుతాయని ఏ సమస్య అయినా కూడా స్వామివారిని దర్శించుకుంటే సమస్యలు తీరుతాయని శివసాంబరాజు గురుజీ చెప్పడం జరిగింది.ఇక్కడ అత్యంత మహిమ గల నాగసర్పం ఉందని ప్రతి పౌర్ణమికి దర్శనమిస్తున్నట్టుగా స్వామి వారు గుర్తించారు.ఇక్కడ దైవసర్పాలు కూడా ఉన్నట్లుగా స్వామి చెప్పారు.

